ప్రజాశక్తి

శనివారం 17 డిసెంబర్ 2022   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రణరంగమైన మాచర్ల

- 'ఇదేం ఖర్మ' ను అడ్డుకోవడంతో వివాదం
- రెచ్చిపోయిన ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరగణం
- ప్రతిఘటించిన బ్రహ్మారెడ్డి గ్రూపు
- 144 సెక్షన్ విధింపు, భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మాచర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం వైసిపి, టిడిపి ముఠాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చెలరేగాయి. టిడిపి వారిపై వైసిపి కార్యకర్తలు, నాయకులు భౌతిక దాడులు చేసే వరకు ఇవి వెళ్లాయి. టిడిపి నేతల ఇళ్లపైనా దాడులతో పట్టణంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటికి వైసిపి కార్యకర్తలు నిప్పుపెట్టారు. ఇదే ఇంట్లో టిడిపి మాచర్ల నియోజకవర్గం కార్యాలయం కొనసాగుతోంది. టిడిపి పట్టణ అధ్యక్షులు దుర్గారావు కారుకు నిప్పుపెట్టారు. తొలుత టిడిపి వారు తమ పార్టీకి చెందిన ముగ్గురిని కొట్టినట్టు వైసిపి నాయకులు తురకా కిషోర్ ఆరోపించగా వైసిపి వారే తమ పార్టీ కార్యకర్తలపై మూకుమ్మడి దాడికిపాల్పడ్డారని టిడిపి నాయకులు ఆరోపించారు.

మాచర్లలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహిస్తుండగా దాన్ని తొలుత మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్ ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. టిడిపి కార్యకర్తలు ప్రతిఘటించడంతో ఘర్షణ రేగింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు గ్రూపులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా పోలీసులతో జూలకంటి బ్రహ్మారెడ్డికి వాగ్వాదం తలెత్తింది. లాఠీఛార్జీలో బ్రహ్మారెడ్డికి దెబ్బలు తగలకుండా టిడిపి కార్యకర్తలు ఆయన్ను రక్షణగా చుట్టూ చేరారు. ఘర్షణ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో తొలుత బ్రహ్మారెడ్డిని పోలీసులు బలవంతంగా గుంటూరు తరలించారు. పోలీసులు బ్రహ్మారెడ్డిని తీసుకువెళ్తున్న వెళ్తున్న వాహనాన్ని కూడా వైసిపి శ్రేణులు వెంబడించగా పోలీసులు నిలువరించారు. బ్రహ్మారెడ్డిని మాచర్ల నుంచి తరలించిన తర్వాత వైసిపి ▶ 2లో

రాజ్యమేలుతున్న రౌడీ రాజ్యం : టిడిపి 2లో

పథకం ప్రకారం టిడిపి దాడులు : పిన్నెల్లి

రాజకీయాన్ని అడ్డం పెట్టుకుని ఫ్యాక్షన్ వివాదాలు : ఎస్పీ

టిడిపి, వైసిపి పరస్పర దాడులు

టిడిపి నాయకుల ఇళ్లల్లో వైసిపి దాడులు

సిఎం వ్యాఖ్యల కలకలం

- పనితీరు మెరుగవ్వాలని ఆదేశం
- మంత్రులు అంబటి, విడదల రజనీకి హెచ్చరికలు
- గడపగడపకు నిర్వహణలో ముస్తాఫా వెనుకంజ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మీ పనితీరు మెరుగుపర్చుకోండి... లేదంటే నేనే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుంది.. ఈ పరిస్థితి తీసుకురావొద్దు.. అంటూ వైసిపి ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన హెచ్చరికలు ఆ పార్టీలో కలకలం రేపాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి ఇద్దరు మంత్రులు, మరో ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానం నిర్ధేశించిన రీతిలో ప్రజల్లోకి వెళ్లడం లేదనే నివేదికలు బయటపెట్టిన సిఎం జగన్ మార్చి వరకు గడువు ఇస్తున్నట్టు ప్రకటించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వెనకబడ్డారని, రెండు జిల్లాల పరిధిలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఇదే కోవలో ఉన్నట్టు నివేదికలను తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షల్లో బయటపెట్టారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో బాగా వెనుకబడ్డారని తెలిసింది. పల్నాడులో మరో ఎమ్మెల్యే కూడా నిర్ధేశించిన పద్ధతిలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం లేదని చెబుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ, ప్రజలతో మమేకం కావడం, వారి సమస్యలు గుర్తించి పరిష్కరించడం, సచివాలయానికి రూ.20 లక్షలు నిధుల వినియోగంలో వెనుకబాటు తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకున్న సిఎం ఆయా అంశాలపై ▶ 2లో

కామాంధుడికి జీవిత ఖైదు

మరణించే వరకూ శిక్ష విధించిన గుంటూరు పోక్సో కోర్టు

కూతురిపై అఘాయిత్యం, ఆత్మహత్యకు ప్రేరణ మెయిన్‌లో

పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ కాఫీ

యోగక్షేమాలు, పిల్లల చదువుపై ఆరా 4 లో

ప్రచారంలో ప్రజా సంఘాలు

స్పందన రాకుంటే సాగు..

- 20వ తేదీ వరకూ గడువిచ్చిన యడవల్లి ఎస్సీ, ఎస్టీ రైతులు
- 21న భూములను దున్ని సాగు చేస్తామని ఉద్ఘాటన
- మద్దతు కోసం పలు గ్రామాల్లో ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తమ భూమలకు సంబంధించి డిమాండ్లపై 20వ తేదీలోగా ప్రభుత్వం, అధికారులు సమాధానం ఇవ్వకుంటే 21న సాగు చేపడతామని యడవల్లి ఎస్సీ, ఎస్టీ రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఇందుకోసం వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన జాతాను పట్టణంలోని ▶ 2లో

కోర్టు ఉద్యోగాల్లో ప్రలోభాలకు లోనుకావొద్దు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి 2 లో

ఉరకలెత్తిన యువజనోత్సాహం

8 లో

మాట్లాడుతున్న కలెక్టర్

తడిసిన దాన్యానికీ మద్దతు ధర

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలకు విక్రయించే విధంగా, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందనే విషయంపై రైతులకు నిత్యం అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం కలెక్టరేట్‌లో వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వలన ధాన్యం పాడైపోతుందని రైతులు అందోళన గురై ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా చూడాలన్నారు. నిర్దేశిత తేమ 17 శాతం ఉన్న 75 ▶ 2లో

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

18న ఎపి ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 18 న గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లోని జింఖానా ఆడిటోరియంలో జరగనున్నట్లు ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అంది బాలచంద్రమౌళి తెలిపారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ సమావేశానికి సం బంధించిన వాల్‌పోస్టర్‌ను తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఒ పి.శ్రీనివాసులు, దుగ్గిరాల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి భీమవరపు మధుసూదన్‌రెడ్డి ఉపాధ్యక్షులు డిప్యూటీ తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సమావేశానికి ఉద్యోగుల హాజరై విజయవంతం చేయాలని కోరారు.

టి.టి.డి. బోర్డు సభ్యునిగా దాసరి కిరణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రముఖ సినీ నిర్మాత దాసరి కిరణ్ కుమార్ ను టి.టి.డి. బోర్డు సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మా దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. హరి జవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెనాలికి చెందిన దాసరి కిరణ్ మచిలీపట్నం ఎంపి వి.బాలశౌరి అనుచరుడుగా ఉన్నారు. ఆయన గతంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుగా పనిచేశారు. ప్రస్తుతం సినీ నిర్మాతగా ఉన్నారు.

కోర్టు ఉద్యోగాల్లో ప్రలోభాలకు లోనుకావొద్దు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

కోర్టుల్లో ఉద్యోగాల కోసం ఈనెల 21వ తేదీ నుండి జనవరి 2వ తేదీ వరకూ హైకోర్టు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, నియామక ప్రక్రియ ప్రభావితం చేస్తామని పలువురు మోసగాళ్లు డబ్బులు వసూలు చేయటానికి, నిరుద్యోగులను ప్రలోభపెట్టే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రలోభాలను నమ్మి మోసపోవద్దని, అలాంటి వారు ఎవరైనినా గుర్తిస్తే వారి వివరాలు జిల్లా కోర్టు వారికి తెలియజేయాలని సూచించారు. ప్రలోభాలకు గురిచేసేవారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పథకం ప్రకారం టిడిపి దాడులు : పిన్నెల్లి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపి ఒక పథకం ప్రకారమే వైసిపి వారిపై దాడులకు పాల్పడ్డారని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఆయన గుంటూరు ప్రభుత్వ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. టిడిపి నాయకులు మాచర్లకు వస్తూనే మారణాయుధాలు తీసుకొచ్చారని, వైసిపికి చెందిన ముగ్గుర్ని కింద పడేసి రాళ్లతో కొట్టారని, ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా ఉన్నాయని అన్నారు. మాచర్లలో ఫ్యాక్షన్ చరిత్రను మళ్లీ పాదుకొల్పడానికి టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రయత్నిస్తున్నారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ డైరెక్షన్లోనే ఇదంతా నడుస్తోందని ఆరోపించారు. బ్రహ్మారెడ్డి నివాసానికి టిడిపి వాళ్లే నిప్పు పెట్టారన్నారు.

రాజకీయాన్ని అడ్డం పెట్టుకుని ఫ్యాక్షన్ వివాదాలు

తెల్లారేసరికి నిందితులను అరెస్టు చేస్తాం : ఎస్పీ

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన గొడవలు నేపథ్యంలో ఎస్పీ రవి శంకర్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా కొనసాగుతున్న ఫ్యాక్షన్ గొడవలను ఏదో ఒక రాజకీయ పార్టీని అడ్డం పెట్టుకొని మాచర్ల నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన పలు హత్య కేసులలో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులు వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. శుక్రవారం జరిగిన వివాదాలలో ఫ్యాక్షన్ మూలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. వివాదాలకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించామని తెల్లవారేసరికి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. వివాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే పిన్నెల్లి తనకు ఫోన్ చేశారని ఏ పార్టీకి చెందిన వారైనా సరే నిందితులను అదుపులోకి తీసుకుని పరిస్థితి చక్కదిద్దాలని సూచించారని పేర్కొన్నారు. మాచర్ల పట్టణం మొత్తం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, 144 సెక్షన్ అమలు చేసి పూర్తిగా పోలీసుల అదుపులో ఉందని చెప్పారు. మాచర్లలో ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన వ్యక్తులు ఉన్నారన్న సమాచారంతో ఉదయం నుంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించామని మారణాయుధాలు ఏమి లభించలేదని,

మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

నేర చరిత్ర కలిగిన వ్యక్తులే ఉద్దేశ పూర్వకంగా దాడులు చేశారని పేర్కొన్నారు. ఫ్యాక్షన్ గొడవకు రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారన్నారు. మాచర్ల ఘటనపై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళుతున్నట్లు ఎస్పీ తెలిపారు.

తడిసిన దాన్యానికీ మద్దతు ధర

(మొదటి పేజీ తరువాయి)

కిలోల బస్తాను రూ.1545కు కోనుగోలు చేస్తారని, అదనంగా ఉన్న తేమ ప్రతి ఒక్క శాతానికి కిలో తరుగు తీసి కొంటారని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోపు నగదు జమ చేస్తారన్నారు. జిల్లాలో మొదటి విడతలో 67 మంది రైతుల వద్ద కొనుగోలు చేసిన 420 క్వింటాళ్లకు రూ.80 లక్షలు ఐదు నుంచి ఏడు రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. వాతవరణ శాఖ సూచనల మేరకు డిసెంబరు 20 తేదీ తరువాత మరలా తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కోతలు పూర్తయిన ధాన్యంతో పాటు, త్వరలో కోతలు జరిగే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేసేందుకు అవరమైన గన్నీ బ్యాగ్‌లు, రవాణా సౌకర్యాలను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల సంస్థ అధికారులను ఆదేశించారు. ఇటీవల తుపాను వలన నష్టపోయిన పంటలను వెంటనే పరిశీలించి పరిహారానికి ప్రతిపాదనలు అందించాలని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అదికారులను ఆదేశించారు. పొలాలకు సాగునీరు సరిగా అందించేలా ఇరిగేషన్ అధికారులు ఇప్పటి నుంచే కాల్వల మరమ్మతు, తూటికాడ తొలగింపుకు ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయాలన్నారు. రబీలో సాగు చేసిన పంటలను ఇప్పటి నుంచే ఈ-క్రాప్ బుకింగ్ ప్రారంభించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.వెంక టేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖాధికారి సుజాత, ఏపీఎంఐపీ అధికారి వజ్రశ్రీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈదర రాంబాబు, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డీఎం కృష్ణారావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ డీఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

స్పందన రాకుంటే సాగు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా కార్యదిర్శ టి.పెద్దిరాజు ప్రారంభించారు. తాతపూడి, రాజాపేట, బొప్పూడి, గోపాలంవారిపాలెం, లింగంగుంట్ల, కావూరు, గోవిందపురం, కట్టుబడి వారిపాలెం, గంగన్నపాలెం, పోతవరం తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా యడవల్లి దళిత రైతులు మాట్లాడుతూ సొసైటీ ద్వారా తమకు వచ్చిన భూములను గ్రానైట్ నిక్షేపాల పేరుతో ప్రభుత్వం తీసుకుందని, అయితే భూసేకరణ చట్టం ద్వారా కాకుండా కేలవలం మంత్రివర్గ తీర్మానం ద్వారా తీసుకుని తమకు పరిహారంలో తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. దీనిపై తాము వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సహకారంతో ఇప్పటికే పలుమార్లు ఆందోళన చేశామని, ఈ నెల 11వ తేదీన తమ భూముల్లోకీ వెళ్లి నిరసన తెలిపామని చెప్పారు. చట్ట ప్రకారం పరిహారం, ఇతర డిమాండ్లపై భూముల్లో బ్యానర్లు పాతామని, వాటిపై ప్రభుత్వం, అధికారులు స్పందించి 20వ తేదీలోగా గ్రామ సభ నిర్వహించాలని కోరామని చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోకుంటే 21వ తేదీన భూములను దున్ని సాగు మొదలు పెడతామని స్పష్టం చేశారు. తమ పోరాటానికి అన్ని సంఘాలు, గ్రామాలు, ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, బాధిత రైతులు పి.వెంకటే శ్వర్లు, ఎం.విల్సన్, శాంసన్, కె.రోశయ్య, శివయ్య పాల్గొన్నారు.

సిఎం వ్యాఖ్యల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలతో ముఖాముఖిగా మాట్లాడారు.పార్టీ అధిష్టానం నిర్ధేశించిన రీతిలో గడపగడపకు కార్యక్రమానికి కొంమంది ఎమ్మెల్యేలు వెళ్తున్నా మరికొంతమంది మొక్కుబడిగా పాల్గొంటున్నారని నివేదికలు వెళ్లాయి. ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తెలుసుకునేందుకు నేరుగా ప్రతి ఇంటికీ వెళ్లాలని సిఎం జగన్ సూచించారు. ఈ మేరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 14 మంది ఎమ్మెల్యేల్లో నలుగురు మినహా మిగతా 10 మంది నిర్ధేశించిన మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు నివేదికలు వెళ్లాయి. రోజుకు 8 గంటల పాటు ప్రజల్లో ఉండాలని నిర్ధేశించినా కొద్ది మంది అరగంట సేపు మాత్రమే పర్యటిస్తున్నారు. స్థానిక సమస్యలు పరిష్కారానికి కేటాయించిన నిధుల వినియోగంలో కొంతమంది ఎమ్మెల్యేలు బాగా వెనుకబడ్డారు. కొంత మంది ప్రతిపాదనలు అధికారులకు సమర్పించారు. ఈ పనులు మార్చిలోగా పూర్తి కావాలని ప్రభుత్వం నిర్ధేశించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానికంగా ఉండాలన్న అంశాన్ని కూడా సిఎం ప్రస్తావించారు.

ఎమ్మెల్యే శ్రీదేవి మౌనం

మరోవైపు తాడికొండకు అదనపు సమన్వయకర్తగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ స్థానంలో కత్తెర సురేష్‌కుమార్‌ను నియమించిన నేపథ్యంలో ఈ సమావేశానికి ఆయన కూడా హాజరయ్యారు. గుంటూరులో తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను ఆయన గురువారమే మర్యాద పూర్వకంగా కలిశారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ నియామకాన్ని వ్యతిరేకించిన శ్రీదేవి.. సురేష్‌కుమార్ నియామకంపై మౌనం దాల్చారు.

రణరంగమైన మాచర్ల

(మొదటి పేజీ తరువాయి)

ముఠా మరింత రెచ్చిపోయింది. బ్రహ్మారెడ్డి ఇంటికి నిప్పు పెట్టడంతోపాటు టిడిపి నాయకులు నివాసం ఉంటే పావని అపార్టుమెంట్‌పై దాడికి పాల్పడ్డారు. పలు వాహనాలకు నిప్పు పెట్టారు. ఘర్షణలతో మాచర్లలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు 144 సెక్షన్ విధించి దుకాణాలు, లాడ్జిలను మూయించారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనే భయం, ఆందోళన పట్టణ వాసులను ఆవహించింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇరు పార్టీలకు చెందిన వారు మాచర్ల పట్టణానికి వస్తున్నారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఘర్షణల్లో వైసిపి శ్రేణులను నిలువరించడంలో పోలీసులు విఫలమయ్యారని గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు ఆరోపించారు. ఇళ్లపై దాడికి పాల్పడుతున్నా, వాహనాలు, పార్టీ కార్యాలయానికి నిప్పుపెట్టినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే దూళ్లిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు.

రాజ్యమేలుతున్న రౌడీ రాజ్యం : టిడిపి

ప్రజాశక్తి - నరసరావుపేట

టిడిపి శ్రేణులపై మాచర్లలో వైపిపికి చెందిన గూండాలు రాళ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అత్యంత దుర్మార్గమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. వైసిపి అసమర్థ పాలనను ఎండగడుతూ టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఇది తట్టుకోలేని వారు దాడి చేశారని ఆరోపించారు. అడ్డుకోవాల్సిన పోలీసులు పట్టించుకోపోవడం దారుణమని, రాష్ట్రంలో ఫ్యాక్షన్, అరాచక రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేక మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి సూచనలు మేరకే ఈ దాడులు జరిగాయని ఆరోపించారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి ఫ్యాక్షన్ అరికట్టాలని డిమాండ్ చేశారు. వీటిని తమ పార్టీ సహించబోదని, పోరాడతామని, బాధితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

సమావేశంలో మాట్లాడుతున్న కె.మెటిల్డాదేవి, మల్లీశ్వరి తదితరులు

కార్మికుల హక్కుల సాధనకు, సమస్యలు పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు కె.మెటిల్డా దేవి అన్నారు. ఈ నెల 18,19 తేదీలలో వినుకొండలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం శుక్ర వారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సన్నాహక సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మెటిల్డాదేవి మాట్లాడుతూ ఈ నెల 18 న వినుకొండ బస్టాండ్ వద్ద జరిగే మహాప్రదర్శన, మహాసభలలో అంగన్వాడీలు వర్కర్స్ హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి చెందిన వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరి ష్కారానికి చేయాల్సిన పోరాటాలు గురించి మహాసభలో చర్చిం చడం జరుగుతుందన్నారు. గుంటూరు మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరి ష్కారానికి హక్కుల సాధనకు మహాసభల తీర్మానం మేరకు యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కవిత, సిలార్, తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ రైఫిల్ షూటింగ్‌లో దీక్షితకు కాంస్యం

ప్రజాశక్తి-గుంటూరు

సిబిఎస్ఇ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 15 వరకూ తమిళనాడు, దిండిగల్‌లోని అనుగ్రహ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన సౌత్‌జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరుకు చెందిన దొంతిబోయిన దీక్షితఫణి సత్తా చాటింది. వెంకటేశ్వరా బాలకుటీర్‌లో 6వ తరగతి చదువుతూ, నగరంలోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్, రైఫిల్ షూటింగ్ అకాడమీకి చెందిన దీక్షిత ఫణి అండర్ 14 ఎయిర్ రైఫిల్ పీప్సైట్ బాలికల విభాగంలో 361 పాయింట్లు సాధించి, కాంస్యపతకం కైవశం చేసుకుంది. అలాగే రాంచిలో జరిగే ఆలిండియా సిబిఎస్ఇ నేషనల్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది. దీక్షిత ఎంపిక పట్ల అకాడమీ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వ రరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రతిభగల విద్యార్థులను ఆదుకోండి : చుక్కపల్లి

ఎన్‌విఎస్ సంస్థ ఆధ్వర్యంలో లాప్‌టాప్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాజంలో ప్రతిభ గల పేద విద్యార్థులను ఆదుకోవాలని పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్ సూచించారు. గుంటూరులో శుక్రవారం డిసిసిబి మాజీ డైరెక్టర్ ఎన్.వి.వర ప్రసాద్ జన్మదిన వేడుకలు నవభారత్ నగర్ లో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నెలకుదుటి వెంకట్రావు చిలకాయమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ చేశారు. పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రతిభకు పేదరికం అడ్డుకాదన్నారు. చదువుపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు పేదవారిని ఆదుకోవాలని సూచించారు. ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ నేత గోరంట్ల పున్నయ్య చౌదరి మాట్లాడుతూ పేద విద్యార్థులకు బుజ్జి అందిస్తున్న సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు... మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచటానికి అందరూ సహకరించాలన్నారు. పేద వర్గాలకు తమ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పేదరికంలో ఉండి చదువుకోవాలన్న ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ నన్ను సంప్రదించవచ్చని బుజ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

కమ్మజన సేవా సమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, బిల్డర్ ఆళ్ల శివారెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బుజ్జి మిత్ర మండలి పిడికెటి తిలక్ బాబు, కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్, శ్రీధర్, ధనరాజ్, శంకర్, మన్నెం శివనాగ మల్లేశ్వరరావు, ఎల్వీఆర్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మైనేని రాంప్రసాద్, మండల అధ్యక్షుడు బెల్లంకొండ వీరయ్య, మండల ఉపాధ్యక్షుడు భాష ,మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రాంగోపాల్రావు, సాంబిరెడ్డి, దిగుమతి అప్పారావు, సర్పంచ్ అనిల్ ,మాజీ సర్పంచులు సాంబిరెడ్డి ,నల్లబోతు నరసింహారావు, సుఖవాసి శ్రీనివాసరావు, కేశవరావు యాదవ్, దండ నాగేంద్ర ,బత్తుల రాజేష్, కాకతీయ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రాబరీ కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

రాబరీ కేసులో నిందితుడిగా ఉండి వారెంట్‌ను సైతం లెక్కచేయకుండా తప్పించుకు తిరుగుతున్న యువకుడిని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన వేము నవీన్‌కుమార్ అలియాస్ కిల్లర్‌పై 2018లో రాబరీ కేసు నమోదైంది. కోర్టు వాయిదాలకు గైర్హాజరౌతున్న నేపథ్యంలో సెకండ్ ఏఎంఎం కోర్టు నవీన్ కుమార్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిందితుడిని రూరల్ ఎస్ఐ అరెస్ట్ చేసి, సెకండ్ ఏఎంఎం కోర్టులో హాజరుపరచగా, అతనికి ఈనెల 30 వరకూ న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావారణంలో జీవించాలని, అందుకు బిన్నంగా అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టం నుంచి తప్పించుకోలేరని ఎస్ఐ చెప్పారు.

ఆత్మహత్యాయత్నాన్ని నిలువరించిన హెడ్‌కానిస్టేబుల్

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరికి చెందిన వృద్ధుడు చెరుకు వెంకటేశ్వ రరావు సీతానగరం పుష్కర ఘాట్ వద్ద కృష్ణానదిలోకి దూకి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సమయంలో విధులు నిర్వర్తిస్తున్న తాడేపల్లి హెడ్‌కానిస్టేబుల్ జి.నాగేశ్వరరావు గమనించి ఆత్మహత్యా ప్రయత్నాన్ని నివారించి వెంకటేశ్వరరావును ఒడ్డుకు చేర్చారు. మంగళగిరి తప్ప అడ్రస్‌గానీ, ఫోన్ నెంబరుగానీ తెలపలేకపోతున్నాడని చెప్పారు. వృద్ధుని తరుపు కుటుంబసభ్యులు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంప్రందించాలని కోరారు.

సాదాబైనామాల క్రమబద్ధీకరణ సక్రమంగా చేపట్టాలి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ ధరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో విచారించి సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలసి సాదాబైనామాల క్రమబద్ధీకరణ ధరఖాస్తుల పరిష్కారంపై సబ్ కలెక్టర్, ఆర్‌డిఒ తహ శీల్దార్లు, సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ భూములు రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో సాదాబైనా మాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని కోనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసి, భూ హక్కు పత్రాలు అందించేందుకు ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణకు నిబంధనలను సరళతరం చేస్తూ మరోసారి అవకాశం కల్పించిందన్నారు. దీని ద్వారా 1-11-2021 వరకు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయభూమిని క్రమబద్ధీకరణ చేసుకునేందుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులకు నోటీసులు అందించి తహశీల్దారు కార్యాల యంలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. విచారణ పూర్తి చేసి, అమోదించిన ధరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లింపుకు రిజిస్ట్రేషన్ శాఖకు పంపించాలన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన ధరఖాస్తులకు సంబంధించి భూములను రెవెన్యూ రికార్డులలో ఖచ్చితంగా అప్‌లోడ్ చేయాలన్నారు. ధరఖాస్తులను చిన్న చిన్న కారణాలతో తిరస్కరించకుండా సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉన్న వివరాలతో అమోదించి రైతులకు మేలు జరిగేలా రెవెన్యూ అధికారులు సకాలంలో చర్యలు తీసుకోవాలన్నారు.

మెల్లెంపుడిలో ఉచిత పశు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని మెల్లెంపుడిలో ఎంపియుపి స్కూల్ పక్కన పాత పాల కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం ఉచిత పశు వైద్య పరీక్షలు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారి దత్తత గ్రామమైన మెల్లెంపుడిలో ఉచిత పశువైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో పశువులకు వైరస్ వ్యాధులు సోకడంతో గ్రామస్తుల కోరిక మేరకు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ పి. నరేంద్రరెడ్డి ,రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ,కోశాధికారి శెట్టి రామకష్ణ, క్లబ్ అడ్మిన్ చంద్ర ఓబులారెడ్డి, రోటరీ సభ్యులు ఏ.రవీంద్రా రెడ్డి, ఆర్ సి సి మెంబర్స్,రాజారాంరెడ్డి, ఆళ్ల పున్నారెడ్డి, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను గ్రామస్తులను రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారు సత్కరించారు.

కేసుల రాజీతో ఇరువర్గాలకు మానసిక ప్రశాంతత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

కోర్టులలో పెండింగ్‌లో ఉన్న సివిల్, రాజీ పడ్డదగ్గ క్రిమినల్ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొని మానసిక ప్రశాంతత పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారధి తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు అవరణలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పార్ధ సారధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రత్నకుమార్‌తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించేందుకు రాజీ పడదగ్గ కేసులను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సూచనలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్‌లు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లు 2023 సంవత్సరంలో ఫిబ్రవరి 11న, మే 13న సెప్టెంబర్ 9న, డిసెంబర్ 9న నిర్వహించనున్నారన్నారు. కక్షిదారులు కూర్చొని మాట్లాడుకోవటం ద్వారా చాలా వరకు కేసులు పరిష్కరం అవుతాయన్నారు.

మిర్చియార్డులో వైయస్సార్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయం దండగ కాదు పండుగ అని నిరూపించిన మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు.

గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చియార్డు) ప్రవేశ ద్వారం వద్ద నూత నంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము)తో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్క రించారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2004లో ఉచిత విద్యుత్ ఇవ్వడం ద్వారా దేశం మొత్తానికి వైఎస్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయానికి సాయం చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సష్టించారని తెలిపారు. ఎమ్మెల్యేలు మద్దాళి గిరి, మహ్మద్ ముస్తఫా, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనే యులు, కుర్రి సాంబిరెడ్డి, యలమంచిలి పుల్లారావు, కొత్తూరి సుధాకర్, మిర్చియార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మిర్చియార్డు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడుకి సకాలంలో వైద్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక నల్లపాడు రోడ్ లోని లయోల పబ్లిక్ స్కూల్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రునికి గుంటూరుకి చెందిన ప్రముఖ వైద్యులు నేషనల్ లివర్, గ్యాస్ట్రో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. వై. షేక్ అత్యవసర వైద్యసేవలు అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. వివరాలలోకి వెళితే డాక్టర్ వై.షేక్ గుంటూరు నుండి సత్తెన పల్లికి ఒక ప్రైవేటు కార్యక్రమానికి వెళ్తుండగా లయోల పబ్లిక్ స్కూల్ వద్ద రోడు ప్రమాదంలో గాయపడి తీవ్ర రక్త శ్రావంతో స్రహ కోల్పోయి రోడ్డు మీద పడి ఉన్న క్షతగాత్రుని చూసి తన కారుని ఆపి ప్రమాద స్థితిలో ఉన్న క్షతగాత్రునికి అత్యవసరమైన వైద్యసేవను అందించారు. ఆంబులెన్స్‌కి ఫోన్ చేసి ఆంబులెన్స్ వచ్చేదాక అతనికి వైద్య చికిత్సని అందించారు. అతని ప్రాణాలు కాపాడారు. దీనితో బాధితునికి సరైన సమయంలో అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడినందుకు స్థానిక ప్రజలు డాక్టర్ వై. షేక్ గారిని అభినందించారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సీతానగరంలో చెత్త పన్ను రద్దు చేయాలని ఇంటింటికీ తిరిగ కరపత్రాలు పంపిణీ చేశారు. పేదలకు భారంగా ఉన్న చెత్తపన్నును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కెఎల్ రావు కాలనీ శాఖ కార్యదర్శి కె.మేరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేంపాటి సామ్యేలు, స్థానికులు పాల్గొన్నారు.

250 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నరసరావుపేట :గుంటూరు రోడ్డులో 2వ పట్టణ పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తిని నిలువరించి వాహన ధ్రువీకరణ పత్రాలు గురించి అడుగుతుండగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. దీంతో పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా 250 గ్రాముల గంజాయి లభించింది. పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకుని, బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన జడ లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తామని 2వ పట్టణ సి.ఐ రహంతుల్లా శుక్రవారం తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ సీజ్

ప్రజాశక్తి-తెనాలి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లోడును పట్టణ ఒన్ టౌన్ పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక రామలింగేశ్వర పేట శ్రీ సాయి లక్ష్మి రైస్ మిల్లు నుంచి పిడిఎస్ రైస్ తరలిస్తున్న సమాచారంతో గురువారం రాత్రి ఎస్ఐ డేవిడ్ రాజు దాడిచేశారు. గాంధీ చౌక్ లో బియ్యం లోడు లారీని అదుపులోకి తీసుకున్నారు. లారీలో 50 కేజీల 317 బియ్యం బస్తాలను సీజ్ చేశారు. మిల్లు యజమాని తాడిపర్తి కష్ణ కుమార్ తో పాటు డ్రైవర్ సయ్యద్ ఖాజాపై కేసు నమోదు చేశారు. బియ్యాన్ని కాకినాడ తరలిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE::NARASARAOPET

I.P. No. 52 / 2022

Between:-

Marri Veera Swami@Marri Somaiah, S/o.Bollaiah, R/o.Door No:1-43, Lingarao Palem,Yadlapadu(Md), Palnadu Dist. ......Petitioner

and

1)Tokala Koteswara Rao,S/o.Sivaiah,2)Tokala Bushaiah, S/o.Venkata Rao, 3)Tokala Mastan Rao, S/o.Satya Narayana, 4)Thulabandhula Koteswaramma, W/o.Venkateswarlu, 5)Alokam Sanjeevaiah, S/o.Rama Swami, All are R/o.Lingarao Palem, Yadlapadu(Md), Palnadu Dist., 6)Gottipati Siva Sankara Rao, S/o.Venkateswarlu, R/o. Jaggapuram, Yedlapadu(Md),Palnadu Dist., 7)Patan Allabhakshu, S/o. Not Known, R/o.Athota(vil),Kollipara(Md), Guntur Dist., 8)Marri Gopi, S/o.Gangaiah, 9) Kalahasthi Ramulamma,W/o.Venkateswarlu, 10) Katteboyina Venkateswarlu, S/o.Not Known, 11) Uppalamarthi Venkat Rao, S/o.Ramaiah, 12)Uperetla Sambaiah, S/o.Venkataswami,13)Bandaru Yedu kondalu, W/o.Narasimha Rao, R-8 to R-13 Are R/o. Lingaraopalem, Yedlapadu(Md),Palnadu Dist., 14) Martha Surendranath, S/o.Poluraju, R/o. Thummalapalem, Prathipadu(Md),Guntur Dist., 15) Ala KotiReddy,S/o.Chenchi Reddy,R/o. Chirumamilla (Vil), Nadendla(Md), Palnadu Dist., 16)Pamulapati Chandramouli, S/o.Siva Mohana Rao, R/o. Chirumamilla(Vil), Nadendla(Md), Palnadu Dist., 17) Sontineni Rama Chandraiah, S/o.Devaiah, 18) Makineni Krishna Murthy, S/o.Siva Ramaiah, 19) Parella Anjaneyulu,S/o.Venkata Appaiah, 20) Gopidesi Gouraiah, S/o.Yalamandha, 21)Chirra Nageswara Rao, S/o.Raghavulu, 22)Pulagam Anjamma, W/o.Annamaiah, 23)Katta Govindamma, W/o.Lakshamaiah, 24)Pulagam Anusha, W/o. Lakshmi Narayana, 25)Pulagam Lakshmi Narayana, S/o.Not Known, R-17 to R-25 Are R/o.Lingarao Palem(Vil),Yedlapadu(Md),Palnadu Dist., 26)The Official Receiver, Guntur. ...Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.23-01-2023**కి వాయిదావేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10.30 ని॥**లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 23-01 -2023.

S.V. Ramana Reddy,

Advocate for Petitioner, Narasaraopet

రాష్ట్రస్థాయి పోటీలకు ఎ.ముప్పాళ్ల విద్యార్థినులు

ప్రజాశక్తి - ఈపూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో ఈనెల 15న గుంటూరులోని నిర్వహించిన రోప్ స్కిప్పింగ్ అండర్-14, అండర్-17 బాల బాలికల విభాగంలో మండలంలోని ఎ.ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థినులు విజయం సాధించినట్లు పీడీ వైవి చిరంజీవిరావు తెలిపారు. పాఠశాలకు చెందిన కోట్ల అనూష అండర్-17లో మూడు నిమిషాల ఎండ్యూరెన్స్ విభాగంలో ప్రథమ స్థానం, వంగపాటి రోహిణి అండర్-17లో స్పీడ్ సైక్లింగ్ రోప్ స్కిప్పింగ్ (మూడు సెకన్లు) విభాగంలో ప్రథమ స్థానం, బండారు తనూజ అండర్-14లో స్పీడ్ సైక్లింగ్ రోప్ స్కిప్పింగ్ (మూడు సెకన్లు) ప్రథమ స్థానం సాధించినట్లు వివరించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. వీరిని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎల్.వెంకటేశ్వర్లు, పిఎంసి చైర్మన్ పి.ఖాసీం పీరా, ఉపాధ్యాయులు అభినందించారు.

టేబుల్ టెన్నిస్‌లో ధనలక్ష్మి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఈపూరు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈనెల 15వ తేదీన గుంటూరు జెకెసి కాలేజీలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ విద్యార్థులు ఎ.జగదీష్‌కృష్ణ, పి.సునీల్ కుమార్, కె.మహేందర్, ఎస్.రాజు ప్రతిభ కనబరిచారన్నారు. వచ్చేనెల 1-5 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు క్రైస్ట్ విశ్వవిద్యాలయం నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయం పోటీల్లో వీరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. వీరిని కాలేజీ సెక్రటరీ,కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఎం.సురేష్ కుమార్, ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు అభినందించారు.

విద్యార్థులకు ఆట వస్తువులు వితరణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను బాడిశ ఎల్లయ్య, బాడిశ వెంకాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి బాడిశ వెంకటేశ్వర్లు శుక్రవారం అందించారు. మరో కుమారుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 15 ఏళ్లుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం యు.లక్ష్మి, బి.వెంకటేశ్వర్లు, చైతన్య కుమార్ పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్‌లోని లంక మోడు కాలనీ ఫిషరీస్ కార్యాలయం వద్ద క్వార్టర్స్ ప్రాంతంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డుకు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎస్.గోపిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వైసిపి నాయకులు ఎస్.వీరారెడ్డి, బి.శ్రీను, బి.సైదులు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కె.ముసలయ్య, టి.పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ కాఫీ

యోగక్షేమాలు, పిల్లల చదువుపై ఆరా

ప్రజాశక్తి - విజయపురిసౌత్

అంతా బాగున్నారా.. మీ ఆరోగ్యం ఎలా ఉంది.. మీ పిల్లలు ఏం చదువుతున్నారు.. ఇంట్లో వారంతా కుశలమేనా.. అంటూ పారిశుధ్య కార్మికులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పలకరించారు. మాచర్ల మండలం కొత్తపల్లికి శుక్రవారం వచ్చిన కలెక్టర్ 'కాఫీ విత్ క్లాప్ మిత్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) మిత్రలతో కలిసి కాఫీ తాగుతూ మాట్లాడి వారి కుటుంబం, ఆరోగ్య విషయాలు అడిగారు. వారిని సత్కరించారు. చెత్త సేకరణ, తరలింపుపై పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అర్హులందరికీ పథకాలు అందించాలని, ప్రధానంగా గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు.

తనిఖీలు.. పరిశీలనలు

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాచర్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. సచివాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, చెత్త సంపద కేంద్రాలను తనిఖీలు చేసి సిబ్బంది, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. మాచర్ల మండలంలోని కొత్తపల్లిని సందర్శించి 'జగనన్న స్వచ్ఛ సంకల్ప' అమలే తీరును, చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. వెల్దుర్తి మండలం, ఉప్పలపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొత్త ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. గర్భిణులకు సుఖ ప్రసవం కోసం తీసుకుంటున్న చర్యలపై వివరాలడిగారు. సచివాలయాన్ని సందర్శించి ఫిర్యాదులు, పరిష్కారంపై ప్రశ్నించారు. అనంతరం మాచర్ల పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పథకం కింద చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. పట్టణంలో మొత్తం 21 లే ఆవుట్స్‌లో 4,159 ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయని, 30 ఇళ్లు పూర్తవగా 26 శ్లాబ్ వేశారని, 19 రోడ్డు లెవల్‌లో దశలో ఉన్నాయని, 785 పునాది స్థాయిలో ఉన్నాయని అధికారులు వివరించారు. డిడ్కో సమీపంలోని జగనన్న లే ఆవుట్‌లో వివరాలు అడగగా 813 ఇళ్ల ప్లాట్లు మంజూరవగా ముగ్గురు గృహలు నిర్మించుకున్నారని, ఆరుగురు శ్లాబ్‌లు వేశారని, ఒకరు శ్లాబ్ లెవల్ వరకు నిర్మించారని, 223 మంది పౌండేషన్ లెవల్ వరకు వేశారని అధికారులు

క్లాప్ మిత్రలతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

వివరించారు. పలువురు మహిళలతో మాట్లాడి నిర్మాణం ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుందని, మెప్మా తరపున రూ.50 వేలు రుణం వస్తుందని, మిగతా కొంత వేసుకుని ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదార్లకు రుణాలు మంజూరు చేసి నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల్లో జాప్యం రాకుండా చూడాలన్నారు. కార్యక్రమాల్లో ఆర్‌డిఒ ఆద్దెయ్య, జెడ్‌పిటిసి మల్లుస్వామి, సర్పంచ్ ఒ.జయప్రకాష్‌రెడ్డి, వైస్‌సర్పంచ్ కొండలు, కమిషనర్ రాంబాబు, తహశీల్దార్ రమేష్‌బాబు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎంపిడిఒ సురేష్ కుమార్, సాగునీటి పారుదల శాఖ డిఇ గోపాల్, ఏఇ బాబు, పిహెచ్‌సి వైద్యులు ముఖర్జీబాయి, పి.కోటిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, జి.బాలిరెడ్డి, జయభరత్‌రెడ్డి, హనిమిరెడ్డి, పున్నారెడ్డి పాల్గొన్నారు.

18, 19 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభ

- 18న వినుకొండలో ప్రదర్శన
- జయప్రదం కోసం నాయకుల పిలుపు

విలేకర్లతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ

సిఐటియు పల్నాడు జిల్లా మహాసభ వినుకొండ పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో జరగనున్నాయని, అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, వినుకొండ పట్టణాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమిస్తోందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదిస్తోందని, ఎల్‌ఐసి, బ్యాంకు, పోస్టల్, టెలికం, రైల్వే, విశాఖ స్టీల్ సంస్థలను అంబానీ, అదానీలకు అప్పజెప్పేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అన్నారు. రాష్ట్రంలోనూ వైసిపి ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తోందని, పిఆర్‌సి అమలు చేయకుండా, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించబూనుకుందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పునూ ప్రభుత్వాలు విస్మరింస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని చెప్పారు. ధరలకు అనుగుణంగా కనీస వేదనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అన్ని అంశాలపై సిఐటియు చేస్తున్న ఉద్యమాన్ని అందరూ కలిసి రావాలని, అందులో భాగంగా జిల్లా మహాసభ సందర్భంగా 18వ తేదీన వినుకొండ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. మహాసభ గుర్రం జాషువా కళా ప్రాంగణంలో జరగుతుందని, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, ముజఫర్ అహ్మద్, ఆర్.వి నరసింహారావు, గుంటూరు విజయకుమార్ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎ.ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ప్రసాద్‌రావు, షేక్ సిలార్, నాసర్‌బి పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ఏడీ వై.నాగశేఖర్

రోజుకు వెయ్యి ఎకరాల రీసర్వే

ప్రజాశక్తి-ఈపూరు

జగనన్న భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూ రీసర్వేను వచ్చేనెల 10వ తేదీనాటికి పూర్తి చేయాలని నరసరావుపేట భూ పరిపాలన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై.నాగశేఖర్ అన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. రోజుకు వెయ్యి ఎకరాలు రీసర్వే చేయాలని, సచివాల సర్వేయర్లతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సహకారం తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో తహసిల్దార్ సిహెచ్ విజయజ్యోతి కుమారి, టాస్క్‌ఫోర్స్ అధికారి భాస్కరరావు, సర్వేయర్లు చండీరాణి, వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కేక్‌ను తినిపిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక పరివర్తన ఆశ్రమం పాఠశాలలో శుక్రవారం సెమీక్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గుజ్జర్లపూడి కన్నా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చౌక్కా చంద్రపాల్ హాజరై కేక్‌ను కట్ చేశారు. క్రిస్మస్ సందేశాన్ని బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డి.అనిల్ కుమార్ అందించారు. పీసీసీ కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, దాసరి జ్ఞానరాజ్ పాల్, తుమ్మల గుంట్ల రామకృష్ణ, జిల్లెల్ల పాల్‌రాజ్, మంగళపుర శంకర్, మాల మహానాడు అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం, దావులూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. పాఠశాలకు షేక్ అబ్దుల్ అజీమ్ రూ.5 వేలు అందజేశారు.

ఆకట్టుకున్న మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్‌లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. మండలంలో అన్ని జెడ్‌పి పాఠశాలల నుండి విద్యార్థులకు 100 నమూనాలను ప్రదర్శించగా ఆకట్టుకున్నాయి. ఇక్కడ ఎంపికైన నమూనాలను జిల్లాస్థాయికి పంపుతామని ఎంఇఒ కెపి బాబురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.రవినాయక్, వి.రెడ్డిపాలెం జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం మాధవీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాల్లో రహదారి ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో లభ్యమైన సిసి ఫుటేజిలను విశ్లేషించి ప్రమాదాలు జరిగిన ప్రదేశాలలో తిరిగి ప్రమాదాలు జరగకుండా ప్రణాళిక ప్రకారం పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లాలో అక్టోబర్ 21 నుండి డిసెంబర్ 14 వరకు వివిధ ప్రాంతాలలో జరిగిన రహదారి ప్రమాదాలపై పోలీసు, రవాణా , నేషనల్ హైవేస్, వైద్య ఆరోగ్యశాఖ, రహదారి ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించి, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతు ప్రమాదాలు జరుగుతున్న రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లలో అవసరమైన చర్యలు సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులు తీసుకోవాలన్నారు. జాతీయ, ఆర్‌అండ్‌బి, మునిసిపల్, పంచాయితి రహదారులపై ఉన్న గుంతల మరమ్మతులకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గుడ్ సమ్మారిటన్ చట్టం పై విస్తత ప్రచారం కల్పించాలన్నారు. రైతులు రహదారులపై ధాన్యం ఆరపోయకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న అడిషినల్ ఎస్పీ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి డిసెంబర్ 14 వరకు 52 యాక్సిడెంట్ కేసులు నమోదు కాగా 48 మంది మరణించినట్లు, 143 మంది గాయాల పాలయినట్లు తెలిపారు. ఉప రవాణ శాఖాధికారి షెక్.కరీం మాట్లాడుతూ చనిపోయిన వారిలో ఎక్కువగా మోటార్ సైకిల్‌పైన ప్రయాణించే వారేనని, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన హెడ్ ఇంజురీ జరిగి 20 మంది చనిపోయారని తెలిపారు. పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌లోడ్, హెల్మెట్ లేని కేసులు, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ బైక్ డ్రైవింగ్ తదితర 3910 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గుంటూరు ఈస్ట్, వెస్ట్ ట్రాఫిక్ సిఐలు నిస్సార్‌బాష, శేషగిరిరావు లు పట్టణంలో మూడు ట్రాఫిక్ కూడలిలలో 2 వారాల నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయట్లేదని, ఏజెన్సీ వారికి చెప్పినా సమస్యను ఇంకా పరిస్కరించలేదని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నిర్మలా, ఆర్టీసి ఏటిఎం కె.సత్యనారాయణ , ఎక్సైజ్ డిసి సుధాకర్ రెడ్డి, తెనాలి మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావ్, గుంటూరు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, నేషనల్ హైవేస్ పిడిడిజిఎం పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

గుంటూరు బార్ అసోసియేషన్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు బిషప్ రెవరెండ్ డాక్టర్ జయరావ్ పాలిమెరా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాద రావు, జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్ధసారధి తదితరులు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి, మెరీక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి ఇల్లా మధుబాబు, ఉపాధ్యక్షులు శరత్‌బాబు, ట్రెజరర్ మనోజ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ జయపాల్ , కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో జిఎంసికి మెరుగైన ర్యాంకు సాధనకు నగర ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు తెలిపారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్స్ సభ్యులతో, పబ్లిక్‌హెల్త్ సెక్షన్ అధికారులు సిబ్బందితో మేయర్ ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.అందుకు పాటశాలల విద్యార్ధులతో ర్యాలీలు, మానవ హారాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో నగరంలోని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సభ్యులు, జిఎంసి సియంహెచ్‌ఓ విజయలక్ష్మి, యంహెచ్‌ఓ భానుప్రకాష్, యస్‌యస్‌లు సోమశేఖర్, ఆనందకుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్లు రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు

ఫిరంగిపురం మండలంలో దెబ్బతిన్న మిర్చి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మాండూస్‌తో పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి ఆజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఫిరింగిపురం మండలంని పొనుగుపాడు, వేమవరం, 113 తాళ్లూరు, తక్కెళ్లపాడు, నుదురుపాడు, అమీనాబాద్ తదితర గ్రామాల్లో రైతు సంఘం నాయకులు బృందం పర్యటించింది. పత్తి, మిర్చి పంట నష్టపోయిన రైతులతో మాట్లాడితగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి రైతులకు పంటనష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్తి నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోయారని, తుపాను వల్ల మిర్చి పంటలో తెలుళ్ళ ఆశించాయన్నారు. ఎకరాకు ఇప్పటివరకు రూ.లక్షా50వేలు పెట్టుబడి పెట్టామని, ఒక్క కోత కూడా కోయలేదని రైతు సంఘం నాయకులకు రైతులు తెలిపారు. సోమవారం స్పందనలో రైతుల సమస్యలపై అర్జీ ఇస్తామని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎం వెంగళరెడ్డి, నాయకులు పచ్చ చిన్న బ్రహ్మానందం, వెంకట ప్రమీల, వై నాగేశ్వరరావు, వై కృష్ణమూర్తి, రైతులు ఉన్నారు.

పెదనందిపాడు మండల మహాసభలో మాట్లాడుతున్న పాశం రామారావు

కాకుమాను మండల మహాసభలో పాల్గొన్న బి.లక్ష్మణరావు

దుగ్గిరాల మండల మహాసభలో మాట్లాడుతున్న డి.లక్ష్మీనారాయణ

మంగళగిరి పట్టణ మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

సంఘటిత ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

అసంఘటిత రంగ కార్మికులకు రూ.26 వేలు వేతనమివ్వాలి

సిఐటియు మంగళగిరి పట్టణ, పెదనందిపాడు, కాకుమాను, దుగ్గిరాల మండల మహాసభల్లో నాయకుల డిమాండ్

పజాశక్తి - పెదనందిపాడు రూరల్

అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనం 26, వేలకు పెంచాలని రిటైర్డ్ బెనిఫిట్ సౌకర్యాలుయి కలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం పెదనంది పాడులో సిఐటియు మండల కార్యదర్శి మద్దూరి సరిత అధ్యక్షతన సిఐటియు మండల మమాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు పెంచి కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు. కరోనా కష్టకాలంలో పంచాయతీ కార్మికులు, ఆశ వర్కర్లు ప్రజలకు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమని వారికి భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించంకుండా నిర్భంధాలతో ప్రభుత్వాలు ఉద్యమాలను ఆపలేరన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు, నాయకులు దోప్పులపూడి రమేష్ బాబు డి భువనేశ్వరి మద్దూరి రమణ జంపని రామారావు, కొత్త వెంకట శివ రావు కాపు వెంకటసుబ్బారావు షేక్ మహబూబ్ సుభాని భీమినేని రవి పర్వతనేని రమేష్ సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - కాకుమాను

వివిధ రంగాల పనిచేస్తున్న కార్మికులు, స్కీమ్ వర్కర్లు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. కాకుమాను మండల సిఐటియు మహాసభ శుక్రవారం యస్.బి.ఐ బ్యాంక్ సెంటర్‌లో నాయకులు కందుల శ్రీనివాసరావు అధ్యక్షత జరిగింది. సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ యానిమేటర్లు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు ప్రభుత్వం జీతాలు చెల్లించిన చెల్లించకపోయిన విధులు నిర్వహిస్తున్నారని, సకాలంలో జీతాలు చెల్లించమంటే ప్రభుత్వం అణిచివేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిషారానికి సిఐటియు నిర్వహించే ఉద్యమాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

13 మందితో కాకుమాను మండల నూతన కమిటీ

అనంతరం 13 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా శశికళ, కందుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా శారద, సహాయ కార్యదర్శి గా ఎ.జ్యోతి ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం దుగ్గిరాల షాది ఖానా లో బి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన సిఐటియు మండల మహాసభ జరిగింది. సభలో లక్ష్మీనారాయన మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు తమ హక్కుల్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించి, కార్మిక చట్టాలు అమలు చేయాలని, పరిశ్రమంలో పనిచేసే కార్మికులకు వేతన సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఠా కార్మికుల సంక్షేమం కోసం, సంక్షేమ బోర్డు ఎర్పాటు చేయాలని కోరారు.

దుగ్గరాల మండల నూతన కమిటీ

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నపూర్ణ, కార్యదర్శిగా జి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా టీ.జయ, సురేష్, సహాయ కార్యదర్శులుగా స్టాలిన్, జయ, సభ్యులుగా ఎసు దాసు, క్రీస్తు దాసు తదితరులను ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాలు శరణ్యమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో సిఐటియు పట్టణ మహాసభ నాయకులు జవహర్లాల్ అధ్యక్షత జరిగింది. సభలో చెంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులకు వచ్చే వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని అన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల హరించే విధంగా పరిపాలన ఉందని విమర్శించారు. ప్రశ్నించే ప్రతి కార్మికుని అణచివేసేందుకు రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఇసుక లేకపోవడం వలన భవన నిర్మాణారంగా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మిక రంగమంతా సంఘటితమై పాలకుల విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్ కార్యక్రమాలు నివేదికను ప్రవేశపెట్టి ప్రసంగించారు. మహాసభలో భవన నిర్మాణ రంగా సంఘం నాయకులు టి శ్రీనివాసరావు, ముఠావర్కర్ సీనియర్ నాయకులు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి పూర్ణ , సిఐటియు నాయకులు జే నవీన్ ప్రకాష్, టి.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

29 మందితో మంగళగిరి పట్టణ నూతన కమిటీ

అనంతరం 29 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. 11 మందితో ఆఫీస్ బేరర్ ఎన్నికయ్యారు. అధ్యక్ష కార్యదర్శులుగా టి శ్రీనివాసరావు, వై.కమలాకర్ ఎన్నికయ్యారు.

రేడియం స్టిక్కర్స్ డ్రమ్స్ ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ వెంకట్రావు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై వి.వెంకటరావు శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై బోడి శంభునివారిపాలెం పరిధిలోని బాలాజీ కోల్డ్ స్టోరేజ్ వద్ద వాహనాల వేగం నియం త్రణకు రేడియం స్టిక్కర్లు కలిగిన డ్రమ్ములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రమ్స్ ఏర్పాటుకు బాలాజీ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, బోడేశంభునివారిపాలెం సర్పంచ్ సహకరించినట్లు చెప్పారు.

భూముల రీసర్వేపై అవగాహన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండల పరిధిలో బొప్పూడిలో భూముల రీసర్వేపై అవగాహన కోసం శుక్రవారం గ్రామ సభను నిర్వహించినట్లు మండల తహశీల్దార్ జి.సుజాత తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ భూ రీ సర్వేలోని పూర్తి విషయాలపై ప్రతి రైతుకు అవ గాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించామన్నారు. ఇందుకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామసభ మండల రెవిన్యూ ఇన్ స్పెక్టరు, చిలకలూరిపేట ఎం.పి.పి దేవినేని శంకరరావు, సర్పంచ్ షేక్ అప్పాపురం రమేష్ బాబు, గ్రామ రెవిన్యూ అధికారి, బొప్పూడి సర్వేయర్ హాజరైనట్లు చెప్పారు.

ఆరోగ్య మిత్రల సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

ఈ నెల 18వ తేదీన విజయవాడలోని రాఘవయ్య పార్క్ వద్ద బాలోత్సవ భవన్‌లో జరగబోవు రాష్ట్ర స్థాయి ఆరోగ్య మిత్రల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర దళిత గిరిజన ఆరోగ్య మిత్రల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు మాచర్ల బుజ్జి, కార్యదర్శి అప్పారావులు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక నిమ్స్ హాస్పిటల్ వద్ద కరపత్రికను విడుదల చేశారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా కృష్ణ, ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, సిఐటియు జేఏసీ చైర్మన్ ఏవి నాగేశ్వరరావులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆరోగ్య మిత్రల భవిష్యత్తు కార్యాచరణ అంశాలపై సదస్సులో చర్చించడం జరుగుతుందని, హక్కులు, న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మిత్రలు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా దళిత గిరిజన సంఘ కార్యదర్శి హరిబాబు నాయక్, రవిచంద్ర, బి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భావితరాల కోసం విద్యుత్ పొదుపు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జాతీయ ఇంధన పొందుపు వారోత్సవాల సందర్భంగా నరసరావుపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శుక్రవారం ర్యాలీ నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులతో నిర్వహించిన ఈ ర్యాలీని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.రెవెన్యూ డివిజన్ కార్యాలయం నుండి మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలో బొగ్గు, గ్యాస్ నిలువలు, తగ్గిపోతున్న తరుణంలో, సోలార్ విండ్ ఎనర్జీ కి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. భావితరాల అవసరాలకు ప్రతి ఒక్కరూ వారి గృహాల్లో విద్యుత్ పొదుపు, భద్రతా సూచనలు పాటించాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభు త్వానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి అవా ర్డు రావడం చాలా గొప్ప విషయమని ప్రశం సించారు. ర్యాలీలో ఎన్. జి. ఓ సంస్థ తరపున ఆర్. కె. దుర్గ పద్మజ, కోటేశ్వర రావు, విద్యుత్ శాఖ తరఫున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏడుకొండలు, వెంకటేశ్వరరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు రాంబాబు, సురేంద్ర పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పొందుపు వారోత్సవాల సందర్భంగా నరసరావుపేటలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ఒరిగ పంటతో అధిక లాభాలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి

ప్రజాశక్తి - కారెంపూడి

ఒరిగ పంట సాగు చేసిన రైతులు అధిక దిగుబడులతో మంచి పలాస ఆదాయం పొందవచ్చని జిల్లా వ్యవసాయశాఖాధికారి మురళి అన్నారు.శుక్రవారం మండలంలోని పేటసన్నేగల్ల గ్రామంలో మిల్లెట్ మిషన్ ఆధ్వర్యంలో రైతులు సాగు చేసిన ఒరిగ, కొర్రలు,ఆండ్రూ కొర్రలు, సాములు వేసిన పొలాలను ఆయన పరిశీలించారు. రైతులు వేసిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆయన తెలిపారు. రైతులు ఆరుతడి పంటలు వేసిందుకు విత్తనాలను కూడా సబ్సిడీ పై ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం ఈ ఏడాదిని మిల్లెట్ ఆఫ్ ది ఇయర్ గా ప్రకటించింది ఆయన తెలిపారు. మండలంలో ఇప్పటికే రైతులు ఒరిగ పంటను సాగు చేశారని ఆయన అన్నారు.రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లను సబ్సిడీ పై అందజేయడం జరుగు తుందని తెలిపారు. పేటసన్నేగళ్ళలో రెండు క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనివలన మార్కెటింగ్ సదుపాయాలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నాయక్,ఏఓ యలమంద రెడ్డి తదితులు ఉన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి

లబ్ధిదార్లకు నేడు టిడ్కో ఇళ్లు పంపిణి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

టిడ్కో ఇళ్లను లబ్ధిదార్లకు శనివారం అందిస్తామని చైర్మన్ రఫాని చెప్పారు. ఈ మేరకు గృహాలను శుక్రవారం పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. మొదటి విడతగా నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజినితోపాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు, మంత్రులు అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్ తదితరులు హాజరవుతారని చెప్పారు.

రేపు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ద్వితీయ మహాసభ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఈ నెల18న జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ద్వితీయ కౌన్సిల్ సమావేశ సభకు ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో నుండి సభకు రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, పిడుగు రాళ్ల ప్రెసిడెంట్ కె.అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక సిటిఒ కార్యా లయంలో శుక్రవారం సమావేశం నిర్వ హించారు. సమావేశంలో ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిడుగు రాళ్ల సెక్రటరీ రవీంద్రా రెడ్డి, కోశాధికారి ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిరణ్ ప్రసాద్, ఏపీజీఈఏ ఉమెన్ వింగ్ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జి.జ్యోతి, యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

మహిళా చట్టాలపై మహిళలు సమగ్ర అవగాహన పెంపొందించు కోవాలని వినుకొండ బార్ అసో సియేషన్ అధ్యక్షులు ఆరే సామ్రాజ్యం తెలిపారు. లింగ వివక్ష పై, మహిళా హక్కులు, సాధికారత మహిళా అభి వృద్ధిపై భారత ప్రభు త్వం నిర్వహిస్తున్న నాలుగు వారాల సంయుక్త కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు నిర్వహిం చారు.శుక్రవారం స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్ల్యు ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సామ్రాజ్యం మాట్లా డుతూ గృహహింస చట్టం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను, వాటి పరిష్కార మార్గాలను వివ రించారు. కార్యక్రమంలో మహిళా సాధికార విభాగం సభ్యురాలు కె.కవిత, ఎన్.వాసంతి, విజయ కల్పన పాల్గొన్నారు.

ఒక్క చాన్స్ అని అధికారమిస్తే.. : ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట : ఒక్క చాన్స్ అని అవకాశమిస్తే, జగన్‌రెడ్డి పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు వాపోతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమ ర్శించారు. పాత 5,6 వార్డుల పరిధిలో శుక్రవారం నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 160,163, 164 పోలింగ్ బూత్‌ల పరిధిలోని ప్రజలతో టిడిపి నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో కొత్త 10వ వార్డుకు అధ్యక్ష, కార్యదర్సులు షేక్ అజారుద్దీన్, షేక్ దరియవలి పాల్గొన్నారు.

వయోవృద్ధులకు కేంద్రం అన్యాయం : లోక్‌సత్తా

ప్రజాశక్తి - చిలకలూరిపేట: దేశ వ్యాప్తంగా రైళ్లలో ప్రయాణిస్తున్న వయోవృద్ధులకు ఇచ్చే రాయితీలు పునరుద్ధరించే పరిస్థితి లేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం అన్యాయమని, దీనిని ఖండిస్తున్నామని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక లోక్‌సత్తా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం పర్యటించే వయోవృద్ధులను పట్టించుకోకుండా, ఉన్న రాయితీలను రద్దు చేయడం సబబు కాదన్నారు. వయోవృద్ధులకు రైల్వే శాఖ చేస్తున్న అన్యాయంపై ప్రధాని ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు.

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - నూజెండ్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) శుక్రవారం నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల పిఎంసి చైర్మన్ వి. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణమ్మ ప్రారంభించారు. ఈ సం దర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల, ములకలూరు, కంభంపాడు, ఎపి మోడల్ స్కూల్ నూజెండ్ల, కేజీబీవీ విద్యా లయం మొదలైన పాఠశాలలు విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అనంతరం, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వినుకొండలో ఎగ్జిబిషన్, డ్రాయింగ్ పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా స్థానిక జాషువా కళాప్రాంగణంలో శుక్రవారం ఎగ్జిబిషన్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. చెత్త నుండి సంపద సృష్టి అనే థీమ్‌కు సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మునిసిపల్ కమిషనర్ డి.శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ దస్తగిరి షకీలా హాజ రయ్యారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ దేవిక, శానిటరి ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పసుమర్రు విద్యార్థి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసుమర్రు విద్యార్థి మహమ్మద్ ఆసిమ్ స్పై మార్షల్ ఆర్ట్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ యాసిన్ శుక్రవారం తెలిపారు. స్థానికంగా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ నేషనల్ లెవెల్ కరాటే కుంగ్ఫు పోటీలలో పాఠశాల విద్యార్థులు కిరణ్,వంశీలు మెడల్స్ , కప్పులు సాధించారన్నారు. ఈ విద్యార్థులను పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎర్రం వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్లు జె. సుబ్బారావు,మస్తాన్ అలీ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందించినట్లు తెలిపారు.

మిర్చి పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖధికారి దీపిక

మిర్చిలో యాజమాన్య పద్ధతులు

ప్రజాశక్తి - తుళ్లూరు

వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంటను ఉద్యానవన శాఖాధికారి దీపిక శుక్రవారం పరిశీలించారు. పెదపరిమి,వడ్డమానులో మిర్చి పంటను పరిశీలించిన అనంతరం రైతులకు పంట సస్య రక్షణకు పలు సూచనలు చేశారు. మిర్చిలో తెగుళ్లు,పచ్చదోమ, తామర పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలని చెప్పారు. ఎకరాకు 19:19:19 కేజీ, మెగ్నీషియం సల్ఫేట్ 1కేజీ , బెల్లం 2 కేజీలకు 200 లీటర్ల నీటిలో కలిపి రెండు రోజులకు ఒక సారి పంటలో వాడాలన్నారు. ఒక ఎకరానికి 10 కిలోల యూరియా,15 కేజీ ల పొటాష్ ను మొక్కలకు తాకకుండా సాళ్ళ మధ్యలో చల్లాలన్నారు. ఒక ఎకరానికి అరకిలో కాపర్ ఫెస్తి సీడ్, యాంటి బయాటిక్స్ సెప్ట్రోసైక్లిన్ కలిపిన ద్రావణాన్ని రెండు రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవడం ద్వారా పురుగుల ద్వారా వచ్చే తెగుళ్లను నివారించు కోవచ్చున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నాగబాబు

జనసేన కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-మేడికొండూరు

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీకు జరగనున్న భరోసా యాత్రను విజయవంతం చేయాలని ఏడుకొండలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు రాచర్ల నాగబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పేరేచర్ల జంక్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18 న సత్తెనపల్లిలో జరిగే కౌలు రైతు భరోసా యాత్రలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఇందులో భాగంగా గుంటూరు నుండి సత్తెనపల్లి వెళుతూ పేరేచర్ల, మేడికొండూరులో కౌలు రైతులతో మార్గమధ్యలో మాట్లాడతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి జన సైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శివ ఫిల్లింగ్ స్టేషన్‌లో స్కీమ్‌ను ప్రారంభిస్తున్న ఐఓసీ అధికారి అజయ్ ముదాలి

ఐఓసీ స్కీమును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మేడికొండూరు

ద్విచక్ర వాహనదారులు ఐఓసీ స్కీమును సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ ఆయిల్ సేల్స్ అధికారి అజయ్ ముదాలి అన్నారు. మండలంలోని పేరేచర్ల డొంక లోని శివ ఫీలింగ్ స్టేషన్ ఐఓసీ బంక్ లో ద్విచక్రవాహనదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్కీమును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో అజయ్ ముదాలి మాట్లాడుతూ ఈ నెల 15 నుండి జనవరి 2023, 15 వరకు క్రిస్మస్, సంక్రాంతి వేడుకలు పురస్కరించుకుని, ఐఓసీ స్కీము అమలులో ఉంటుందని తెలిపారు. ఈ స్కీం యొక్క ప్రాముఖ్యత ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులు రూ.200, రూ.500 కు పెట్రోల్ కొట్టించుకునే వాహనదారులకు కూపన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఆ కూపన్లను లక్కీ డీప్ ద్వారా తీసి, విజేతలను ఎంపికచేసి రూ.200, రూ.500 ఆయిల్ ఉచితంగా కొడతారని తెలిపారు. డీలర్ ఉడతా వేణుగోపాల్, మేనేజర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార పరిశ్రమల అభివృద్ధికి త్వరలో కార్యాచరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆహార పరిశ్రమల అభివృద్ధికి కార్యాచరణను త్వరలో ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ భరత్ కుమార్ తోట అన్నారు. శుక్రవారం విజయవాడలోని మురళీఫార్చ్యూన్ పార్కులో నాలెడ్జ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా, కెఎల్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఫుడ్ ప్రాసెసింగ్,అగ్రిబిజినెస్ సదస్సు ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఎ. కెఎల్ విశ్వవిద్యాలయం ఫుడ్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీనివాసులు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల ప్రక్రియల గురించి వాటి యొక్క స్థానిక అంశాలను ప్రస్తావించారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో అగ్రిబిజినెస్ సెక్టార్ నిపుణులు, అధ్యాపకులు డాక్టర్ పి. త్రిమూర్తి ప్రారంభ సభలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. కార్పోరేట్ వ్యవహారాలు, ప్రభుత్వ సంబంధాలు, దక్షిణ భారతదేశం ఈ పరిశ్రమలకు అందుబాటులో ఉన్న విభిన్న పథకాలు , అవకాశాలు, సాంకేతికత, కిరాణా సామాగ్రి సామాగ్రి అవకాశాలు,మార్కెట్ అభివృద్ధి గురించి విపులంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ కెసిసిఐ డైరెక్టర్ డాక్టర్. అమిత్ జోషి డైరెక్టర్ కెసిసిఐ యొక్క విజన్‌ను విశదీకరించారు. ఆహార ఉత్పత్తులు వాటికి సంబందించిన పరిశ్రమల అభివృద్ధికి దాని కార్యాచరణ విభాగాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. స్థానిక క్రీడాకారులకు ప్రయోజనం చేకూర్చే ఏక్ కోషిష్ చొరవ గురించి వివరించారు. టెక్నికల్ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్ నాయకులు కె.సుభాష్ కిరణ్ ఈ పథకం గురించి క్లుప్తంగావివరించారు.

సదస్సుకు హాజరైన ఫుడ్ టెక్నాలజీ విద్యనభ్యసిస్తున్న కెఎల్‌యు విద్యార్థులు

కేవిఎస్‌లో వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

విద్యార్థుల్లో క్రీడా సామర్థ్యాలను వెలికి తీసేందుకు వార్షిక క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాజేశ్వరరావు అన్నారు. స్థానిక జగ్గడిగుంటపాలెం కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ కె. శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్రీడల పోటీలను శుక్రవారం ఆయన క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. క్రీడాజ్యోతిని వాలీబాల్ జాతీయ క్రీడాకారిణి జాస్మిన్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కారణంగా కొంత కాలం క్రీడలను నిర్వహించలేకపోయామన్నారు. క్రీడల్లో విద్యార్థులు రాణించేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు రన్నింగ్, వాలీబాల్, లాంగ్ జంప్ వంటి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పిడి బి.రవికుమార్, టి.శేషగిరిరావు, ఆర్.రామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ రాజేశ్వరరావు

ఎంఈవోకు ఉపాధ్యాయ సంఘాల సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇటీవల డాక్టరేట్ పొందిన మండల విద్యాధికారి మేకల లక్ష్మినారాయణను శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. మండల పరిషత్ అధ్యక్షులు చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ , ఎంఈవోను అభినందించారు. మండల స్థాయి అధికారిగా ఉండి కూడా నిరంతర విద్యార్థిగా కష్టపడి డాక్టోరేట్ చేయటం విశేషమన్నారు. చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం మాట్లాడుతూ లక్ష్మినారాయణ ఉద్యోగ వర్గాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఏవి గోపాలరావు, ఎం.వెంకటేశ్వర్లు, యూటిఎఫ్ నాయకులు సందీప్, పిఆర్‌టియు నాయకులు కె.నాగపున్నయ్య, పిఎంటిఎఫ్ నాయకులు టి.సత్యనారాయణ, కె.సాంబశివరావు పాల్గొన్నారు.

ఎంఈవోను సత్కరిస్తున్న కమిషనర్, మున్సిపల్ ఉపాధ్యాయులు

పిల్లలు కాదు పిడుగులు

తాడేపల్లి జడ్‌పి హైస్కూల్లో సైన్స్ ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం తమ సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు ప్రదర్శించారు. పిల్లలు కాదు... పిడుగులని నిరూపించుకున్నారు. సమాజ అవసరాలను తీర్చేవిగా, సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఆవిష్కరణలు ఉండాలని ప్రధానోపాధ్యాయులు రాయల సుబ్బారావు, సైన్స్ ఉపాధ్యాయులు అపర్ణ, నాగశేషులు విద్యార్థులకు ఉద్బోధించారు. వాషింగ్ మిషన్, వాటర్ హీటర్లు ఎలా పని చేస్తాయో, పీడనతో పని చేసే జెసి బిని ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించారు. వక్రీ భవనాన్ని తెలిపే ప్రొసర్కిల్ నమూనా ఆకట్టుకుంది. 40 రకాల నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులు 'ఔరా' అనిపించుకున్నారు. మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనకు తాడేపల్లి జడ్‌పి పాఠశాల వేదికైంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్, హరిబాబు, రత్నజయంతి, రాజారావు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆశా కార్యకర్తల నియామకపు ప్రకటన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఖాళీగా ఉన్న ఆశ వర్కర్లను నియమించుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ యాని గ్రేస్ ఒక ప్రకటనలో తెలిపారు అమీనాబాద్ వేములూరిపాడు1, మేరికపూడి2, తక్కెళ్ళపాడు 1, పొనుగుపాడు1.. మొత్తం ఐదు పోస్టులు ఖాళీ గా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత గ్రామ సచివాలయంలో అప్లికేషన్ పూర్తిచేసి ఆయా గ్రామాల ఏఎన్ఎం లకు రెండు రోజులలో అందజేయాలన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం సుమారు 30 మంది టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ హనుమంతరావు అందజేశారు. బ్యాంక్ రుణం రాకపోవటం, సిబిల్ స్కోర్ సమస్య వంటి వివిధ కారణాల వలన ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ కానీ లబ్ధిదారులకు ఆయా సమస్యలను పరిష్కరింపజేసి కార్పొరేషన్ కార్యాలయం సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి సుమారు 30 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ యు.శారదాదేవి పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు విద్యార్థులూ సహకరించాలి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దటానికి విద్యార్థులు సహకరించాలని మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు కోరారు. స్థానిక మారీస్‌పేటలోని ఎన్సిఆర్ఎం హైస్కూల్‌లో క్లాప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటి నుంచి వెలువడే చెత్త తంలింపులో పాటించాల్సిన మెళకువలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియ జేయాలన్నారు. ఘన వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించటం,వేరు చేసిన ఘన వ్యర్థాలను నిర్వహణ కేంద్రాల ద్వారా ప్రాసెస్ చేయడం, ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన డంప్ సైట్ లో చెత్తను సాంకేతికంగా నిర్మూలించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరి సెక్రెటరీలు కె. ప్రియ దర్శిని, వి.లక్ష్మీ ఆదిత్య, పి.విజయరాణి,టి.లక్ష్మీ ప్రసన్న, ఎ.వీరకుమార్, యన్. నరేష్, నగర దీపికలు పాల్గొన్నారు.

యడ్లపాటి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

యడ్లపాటి వెంకట్రావుకు నివాళి

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్రంలో కొనసాగుతున్న వైసిపి అవినీతి పాలనను అంతమొందించటమే యడ్ల పాటి వెంకట్రావ్ ఘనమైన నివాళి అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావ్ వర్ధంతిని ఆయన కుటుంబపభ్యులు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. తొలుత యడ్లపాటి విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గానికి యడ్లపాటి తరువాత తను ప్రాతినిధ్యం వహించటం గర్వంగా ఉందన్నారు. యడ్లపాటి నేటితరం నాయకులకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో వివిఎస్‌కే ప్రసాద్, యడ్లపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో

ఉరకలెత్తిన యుజవనోత్సాహం

కేరింతలు కొట్టించిన జానపద నృత్యాలు - కట్టిపడేసిన సందేశాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

జానపద నృత్యాలతో పల్లె సౌందర్యం.. వినసొంపైన పాటలతో స్వర మాధుర్యం.. లయ తప్పని వాయిద్యాలతో కమ్మనైన సంగీతం.. చిత్రవిచిత్ర వేషధారణలతో చక్కని సందేశం.. రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులు తమలోని కళాత్మక ప్రతిభను ప్రదర్శిస్తుండగా ఆనంద పట్టలేని ప్రేక్షక యువత ఆకాశమే హద్దుగా కేరింతలు కొడుతోంది.. ఇంతటి యువజనోత్సహానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికై భాసిల్లుతోంది.

వర్సిటీలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి. పోకాన్స్, గ్రూప్ సాంగ్, స్కిట్, మిమిక్రీ, స్పాట్ పెయింటింగ్, షార్ట్ ఫిల్మ్‌లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. బహుముఖ అంశాల్లో తమ ప్రతిభను చాటుకుంటూనే లోతైన సందేశాలను ఇచ్చారు. దేశానికి అన్నం పెడుతున్న రైతును కాపాడుకోవాల్సిన అవసరాన్ని, జానపదంలోని అందన్ని, అందులో దాగి ఉన్న సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించిన తీరు కట్టిపడేసింది. స్కిట్‌ల ద్వారా సామాజిక రుగ్మతలపై సందేశాలు ఆలోచింపజేస్తే, రైతు సమస్యలపై ప్రదర్శనలు కన్నీళ్లు తెప్పించాయి. కుచించుకుపోతున్న జానపద కళల ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

ముగింపు వేడుకలకు రోజా, సంపూర్ణేష్‌బాబు

యువజనోత్సవాలు నేటితో ముగియనున్నాయి. చివరి రోజు వెస్ట్రన్ డాన్స్, మోనో యాక్షన్, రంగోళి, వెస్ట్రన్ ఓకల్ సోలో, వెస్ట్రన్ ఓకల్ - ఇన్ మెంటల్ వంటి విభాగాల్లో పోటీలుంటాయి. ముగింపు వేడుకలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్‌కె రోజా, బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు హాజరుకానున్నారని వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, యువజనోత్సవాల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.సునీత తెలిపారు.

మాట్లాడుతున్న కమిషనర్

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న శాశ్వత భూహక్కు సర్వే శుక్రవారం నాటికి 25 శాతం పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శాశ్వత భూ హక్కు సర్వే, ఆస్తి పన్ను వసూళ్లు, రోడ్ల విస్తరణ పనులు, తదితర అంశాలపై సచివాలయ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వడ్డీ లేకుండా ప్రస్తుత అర్ధసంవత్సరం ఆస్తి పన్ను చెల్లింపునకు ఈనెల 31 వరకూ గడువు ఉందని, వసూళ్ళను వేగవంతం చేయాలన్నారు. అనంతరం రెవెన్యూ వసూళ్లపై సమీక్షించి డిశంబర్ నెల ముగుస్తున్నప్పటికీ వసూళ్ల ఆశించిన స్థాయిలో పురోగతి లేక పోవడంపై అసహనం వ్యక్తం చేసి, వసూళ్ళ పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. తక్కువ శాతం వసూళ్లు చేసిన కార్యదర్శుల వారీగా సమీక్షించి, ఈ నెల 31 వరకు ప్రస్తుత అర్ధ సంవత్సరం ఆస్తి పన్నుపై వడ్డీ లేనందున పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. అండర్, అన్ అసెస్మెంట్‌ల వివరాలు అడిగి తెలుసుకొని, సర్టిఫికేట్ అందించేందుకు నిర్దేశిత గడువు ముగిసిందని, నిబందనలకు విరుద్దంగా అండర్ అసెస్మెంట్ అర్జీలు దాఖలు చేయుటలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 92, 97 వార్డ్ సచివాలయ పరిపాలన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. అధిక మొత్తంలో పన్ను బకాయి ఉన్న నాజ్ సెంటర్, కొల్లి శారద మార్కెట్ కాంప్లెక్స్‌లు, ఖాళీ స్థల పన్ను వసూళు వేగవంతం చేయాలన్నారు. ప్రణాళిక విభాగంపై సమీక్షిస్తూ పలకలూరు రోడ్డు, కుగ్లర్ హాస్పిటల్ రోడ్, డొంక రోడ్, ఏటి అగ్రహారం విస్తరణలో డ్రైన్ నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని, అందుకు అవసరమయ్యే టి.డి.ఆర్. బాండ్లు, నష్ట పరిహారం పై ఫైల్ సిద్దం చేయాలని సిటి ప్లానర్‌ని ఆదేశించారు. డొంక రోడ్డు, పలకలూరు రోడ్డు విస్తరణలో పూర్తిగా గహాలు కోల్పోయిన వారి అసెస్మెంట్లను జిఎంసి రెవెన్యూ రికార్డుల నుండి తొలగించేందుకు కౌన్సిల్ ప్రియాంబుల్ సిద్దం చేయాలని ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ జంక్షన్లలో ఫీజులు చెల్లించకుండా ఏర్పాటు చేసిన 44 కెసిపి సిమెంట్ ప్రకటనల బోర్డులకు వినియోగం నాటి నుండి డిమాండ్ విధించి, వసూళ్లు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు, ఆర్.ఓ.లు పాల్గొన్నారు.

1 నుండి అదనంగా పోలియో వ్యాక్సిన్

ప్రజాశక్తి-గుంటూరు : ఎప్పుడూ ఇచ్చే వ్యాధి నిరోధక టీకాతోపాటు కేంద్ర ప్రభుత్వం అదనంగా ఇస్తున్న ఫ్రాక్షనల్ ఇంజక్టబుల్ పోలియో వ్యాక్సిన్‌పె (ఎఫ్‌ఐపివి) ఒకరోజు శిక్షణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణలో సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షిత్, జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ కె.వి.సుబ్బరాజు మాట్లాడుతూ రెగ్యులర్ జరిగే వ్యాధినిరోధక టీకా కార్యక్రమంతో పాటు 2023 జనవరి 1 నుండి 9వ తేదీ వరకూ నెల నిండిన చిన్నారులకు ఎంఆర్ టికాతో పాటు, ఎఫ్ఐపివి కూడా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం, ఫార్మసిస్టలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సిడి, ఎన్‌సిడి అధికారి డాక్టర్ శ్రవణ్‌బాబు మాట్లాడుతూ గర్భిణులకు క్రమం తప్పకుండా హెచ్‌బి పరీక్షలు నిర్వహించి, రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ఇ.అన్నపూర్ణ, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

ఎన్‌సిసి పరీక్షలో ఆర్‌విఆర్ క్యాడెట్ల ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు

భారత సాయుధ దళాల అంతర్భాగంగా దేశ రక్షణలో, సమాజ సేవలో ఎన్‌సిసి విద్యార్థుల పాత్ర దేశ భక్తికి ప్రతీక అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కళాశాల ఎన్‌సిసి బాలుర విభాగంలోని మొత్తం 50 మంది విద్యార్థుల్లో అర్హులైన 11 మంది ఇటీవల జరిగిన బి-సర్టిఫికెట్ పరీక్షల్లో పాల్గొనగా అందరూ ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అందులో పది మంది ఎ-గ్రేడ్, ఒకరు బి-గ్రేడు సాధించారన్నారు. ఆయా సర్టిఫికెట్లను 1(ఎ) ఇంజినీర్‌కాయ్ ఆఫీసర్ కమాండింగ్ కల్నల్ ఎస్.చందర్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయా విద్యార్థులను అభినందించారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ, దేశభక్తిగల పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, లెఫ్టినెంట్ డాక్టర్ తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందించిన విజ్ఞాన్స్ విద్యార్థులు

విజ్ఞాన్స్ యంగ్ జనరేషన్ టీమ్ సేవలు

ప్రజాశక్తి-గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన యంగ్ జనరేషన్ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ దత్తత గ్రామాలైన నారాకోడూరు, వేజెండ్లతో పాటు అంగలకుదురు సమీపంలోని దుండిపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన వివిధ సామాగ్రిని అందజేశారు. నారాకోడూరులోని జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నిత్య అవసరమైన కూలింగ్ వాటర్ టిన్స్‌ను అందజేశారు. వేజెండ్లలోని జెడ్పి హైస్కూల్ విద్యార్థులకు కూలింగ్ వాటర్ టిన్స్, స్టేషనరీను అందించారు. అంగలకుదురు సమీపంలోని దుండిపాలెం గ్రామంలోని 250 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్‌ను అందజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యంగ్ జనరేషన్ టీమ్ విద్యార్థులను విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు అభినందించారు.

అభ్యుదయ కాలేజీలో ఆరోగ్యం అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు : రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సుభప్రదే స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా జూనియర్ కాలేజిలో శుక్రవారం అడాల్‌సెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆడపిల్లల సమస్యలు కౌమార దశలో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పిస్తూ, వాటికి నివారోణాపాయం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బి.శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సుభప్రదే